విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, జనవరి 2025

మద్యం తాగి వాహనం నడపరాదు

విశాలాంధ్ర-శింగనమల : ఎవరైనా చట్టాన్ని ధిక్కరించి మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శింగనమల ఎస్సై విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తరిమెల గ్రామంలో ప్రజలతో సమావేశమై అవగాహన కల్పించారు. శాంతి భద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, ఆటోల్లో పరిమితికి మించి ఎక్కువ మందిని కూర్చోబెట్టుకోరాదని, వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి కలిగి ఉండాలని తెలిపారు

పాలిటెక్నిక్‌లో ఆణిముత్యాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రభుత్వ పాలిటెక్నిక్ మూడో సెమిస్టర్ పరీక్షలలో ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామానికి చెందిన బి.ఉష్రశ్రీ, సి.యశోద, సి.అనురాధ 900 మార్కులకు వరుసగా 864,849,855 సాధించడంతో శుక్రవారం ఉరవ కొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ట్రిబుల్ ఈ శాఖాధిపతి వై.సురేష్‌బాబు కళాశాలలో విద్యార్థినులను సన్మానించారు. వీరిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఉష్రశ్రీ, అనురాధ మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్, నెల్లూరులో, యశోద ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, కడపలో డిప్లొ మాలో కంప్యూటర్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నారు.

వెంకటసాయి ఐటిఐ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-తాడిపత్రి : శ్రీ వెంకట సాయి ఐటిఐ విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఐటిఐ ప్రిన్సిపల్ నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మీడియా ముఖంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న ఎస్.మనోజ్ కుమార్ ఆచారి నేపాల్లో జరిగిన ఇంటర్నేషనల్ జంప్‌రోప్ ఇండో నేపాల్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి ఐటిఐ కళాశాలకు, తాడిపత్రి ప్రాంతానికి, విద్యార్థి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్ట తెచ్చి పెట్టాడు అన్నారు. గోల్డ్ మెడల్ సాధించినందుకు ఎస్.మనోజ్‌కుమార్ ఆచారికి ఆయన తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలు చెప్పారు.

యాడికిలో ఇంటింటి ఫీవర్ సర్వే

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేశారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్తపూతలు తీసి యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌కు పంపాలని ఏఎన్ఎం విజయమేరీకి తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ల్యాబ్‌ను విజిట్ చేసి ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండవ సచివాలయం ఏఎన్ఎం విజయమేరీ ఆశా కార్యకర్తలు సుబ్బలక్ష్మి, సులోచన పాల్గొన్నారు.

రీ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద మట్ల గొంది గ్రామం ఎంపిక

విశాలాంధ్ర-శింగనమల: పైలట్ ప్రాజెక్టు కింద మట్లగొంది గ్రామాన్ని ఎంపిక చేశామని తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పునీత్, సర్వేయర్ స్టీఫెన్, వీఆర్ఓలు గ్రామ సర్వేయరతో సమావేశం నిర్వహించారు. మట్లగొంది గ్రామంలో శనివారం 10 గంటలకు గ్రామ సభ ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి రైతులందరు హాజరు కావాలని కోరారు. పేర్కొన్నారు. సోమవారం గొంది గ్రామంలో సర్వే చేయడం జరుగుతుందని, రీ సర్వేలో రైతులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలకు తరలిరండి ..

విశాలాంధ్ర-కణేకల్లు : స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి శనివారం రాయదుర్గం పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలో రక్తదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు శనివారం మధ్యాహ్నం 11 గంటలలోపు రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతా రామంజినేయ కళ్యాణ మండపానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి ఇప్పటివరకు తెలుగు ప్రజల్లో గుర్తుండే ఏకైక నాయకుడు రాజకీయం అంటేనే పల్లె ప్రాంతాలకు కూడా తెలియజేసిన ప్రజా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన చూపించిన దారిలోనే మేమంతా నేటికీ నడుస్తున్నా మని చెప్పారు. రాయదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అలుపెరుగని ఉద్యమ నాయకుడు రామకృష్ణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జన్మదినం సందర్భంగా అనంతపురంలో అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: విద్యార్థి దశ నుంచి ఉద్యమ నాయకుడిగా ఎదిగిన మాజీ ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ జన్మదినం సందర్భంగా అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగిన రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. నిస్వార్థ రాజకీయానికి మారుపేరుగా ఎమ్మెల్యేగా గెలిచిన రామకృష్ణ తన హయాంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత దక్కిందన్నారు. సాగునీరు. తాగునీరు, సాగునీరు, పీఏబీఆర్‌కు 10 టీఎంసీల నీటి సాధనకు ఉద్యమాలు నడిపిన నిస్వార్థ ప్రజా నాయకుడని ప్రశంసించారు. సమస్యల సాధనకు పాదయాత్ర చేసి జైలుకుపోయిన సంఘటనలు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు వికె. ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలు చేశాడన్నారు. 13వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత రామకృష్ణకి దక్కిందన్నారు. ఆయన జన్మదిన జరుపుకోవడం హర్షించదగినదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, ఎన్.శ్రీరాములు,రాప్తాడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు బి.రమణయ్య, కత్తి నారాయణస్వామి,సంతోష్ కుమార్, కుళ్లయ్ స్వామి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, అనంతపురం సిపిఐ మండల కార్యదర్శి ఎం.రమేష్,అనంత నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, మధ్య తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ చెన్నకేశవులు, కల్లప్ప, అంకన్న, ఎస్ఎఫ్ నాయకులు ఆంజనేయులు, మంజునాథ్, ఉమా మహేశ్వర్, వంకటనాయక్, అన్నదాన కార్యక్రమానికి ప్రదాన వక్తలు మరియు ఎఐఎస్ ఎఫ్ మాజీ నాయకులు ఎస్. తిరుపతయ్య, రేపటి రామాంజనేయులు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

▸ సీపీఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్

విశాలాంధ్ర-యాడికి : రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ నాయకులతో కలిసి పెద్దవడుగూరు మండల సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన చేశారు ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ మిస్ మ్యాచ్ పంట నష్టపరిహారం మొత్తాన్ని తక్షణమే రైతులు ఖాతాలో జమ చేయాలన్నారు. పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా 2024 సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించి దాదాపు 15090 మంది రైతులు దాదాపు 47,575 హెక్టార్లలో అన్ని రకాల పంటలు సాగు చేశారని ఈ క్రాప్ అధారంగా వ్యవసాయశాఖ అధికారుల అంచనా వేశారన్నారు. మండలంలో చాలామంది రైతులు ఎక్కువగా పత్తి, అతి తక్కువ ప్రాంతంలో వేరుశనగను సాగు చేశారని తెలిపారు. పత్తి పంట పెట్టుబడులు ఎక్కువై ప్రతి సంవత్సరం పెట్టిన పెట్టుబడి రాక ప్రభుత్వం ప్రకటించే గిట్టుబాటు ధర సరిపోక నష్టపోవడం జరుగుతున్నది కావున ప్రభుత్వం నుంచి ప్రత్తి రైతులకు సరైన ప్రోత్సాహ కాలు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అధిక వడ్డీలు తీసుకొని పంటసాగుచేసి పంటలు పండక గిట్టుబాటుధరలేక ఒక పక్క కుటుంబ భారం, పోషణ భారమై రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 1000 మంది పత్తిరైతులు దాదాపుగా 20మంది వేరుశనగ రైతులు మిస్ మ్యాచ్ జాబితాలోఆధార్ కార్డు, అకౌంటు నంబర్లు తప్పులు జాబితా సరిచేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు మిస్ మ్యాచ్ రైతులకు పరిహారం ఊసే లేదని, తక్షణమే మిస్ మ్యాచ్ పరిహారాన్ని రైతులకు అందించాలని, అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సహాయం రూ.20 వేలు తక్షణమే రైతులు ఖాతాలకు అందించాలని, రబీలో పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని రైతుల తరపున ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని మండల వ్యవసాయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, పోలారంగస్వామి, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షులు ఆదినారాయణ, హుస్సేన్ పీరా, రంగనాయకులు, నారాయణస్వామి, బి.రామాంజనేయులు, సుధాకర్ గౌడ్, వి.శ్రీనివాస్ రెడ్డి, తలారి అంజి పాల్గొన్నారు.

రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించాలి

రైతు ఉద్యమ నాయకుడు జగ్జిత్ సింగ్ దాలెవల్ ప్రాణాలను కాపాడండి

సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించి రైతు ఉద్యమ నాయకుడు జగ్జిత్ సింగ్ దాలెవల్ ప్రాణాలను కాపాడాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరాల తరబడి వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని, పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, పంజాబ్, హర్యాన, రాష్ట్రాల ప్రజలు నిర్వహిస్తుంటే రైతులకు క్షమాపణలు చెప్పి ప్రధాన మంత్రి అప్పటి ఉద్యమాలను ఆపి మాట ప్రకారం కట్టుబడకుండా... నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదన్నారు. రైతుల బాధలు వినాలన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలి.రైతు ఆత్మహత్యలను నివారించాలని, రైతు చేస్తున్న ఉద్యమాలను విరమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. రైతులను అన్ని విధాలుగా అనుకోవాలని అన్నారు. రైతుల పండించే అన్ని రకాల విత్తనాలకు 90 శాతం పంటలకు సబ్సిడీ మంజూరు చేయాలని, నాణ్యమైన ఎరువులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు జూనైద్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామ సమీపంలో గురువారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన వడ్డే ఆదినారాయణ అవసర నిమిత్తం పట్టణం నుంచి పని ముగించుకొని తిరిగి వెళుతుండగా గ్రామ సమీపంలోని మారెమ్మ గుడి దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆదినారాయణను గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఆటోలో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోమాలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

గర్భస్థ పిండాన్ని కాపాడుకుందాం.. డాక్టర్ ఏ.మహేష్

విశాలాంధ్ర-అనంతపురం: పుట్టుకతో వచ్చే లోపాలు లేదా రుగ్మతలు.. గర్భధారణలో ఏదైనా దశలో సంభవించవచ్చు... సాధారణంగా, గర్భధారణ ప్రారంభ మూడు నెలల్లో, బిడ్డ అవయవాలు ఏర్పడే సమయంలో ఎక్కువగా జన్మ లోపాలు వస్తాయని ఇవి శరీరంలోని ఏ భాగానికైనా ప్రభావం చూపవచ్చు అని కన్సల్టెంట్ పిల్లల వైద్య నిపుణులు కిమ్స్ సవీరా డాక్టర్ మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రోగి, కుటుంబం, సమాజంపై జీవితాంతం ఆరోగ్య సమస్యలను కలిగించవచ్చు. భారతదేశంలో ప్రతి ఏడాది సుమారు 1-3% శిశువులు జన్మ లోపాలతో పుట్టడం వల్ల సుమారు 2.7 కోట్ల శిశువులకు ఈ సమస్య తలెత్తుతోందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పుట్టుకతో వచ్చే లోపాల అవగాహన నెల (బర్త్ డిఫెక్ట్ అవేర్నెస్ మంత్ - బి డి ఏ ఎం) జరుపుకుంటారు. దీని ఉద్దేశం పుట్టుకతో వచ్చే లోపాల గురించి అవగాహన పెంచడం మరియు పుట్టుక లోపాలతో పుట్టిన పిల్లల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నాలను ప్రోత్సహించడం. ఈ సంవత్సరానికి థీమ్: "మీ కోసం ఉత్తమం, మీ బిడ్డ కోసం ఉత్తమం" ప్రతీ తల్లి గర్భధారణ సమయంలో నిరంతరం వైద్యుడిని సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పుట్టుకతో వచ్చే చాలా లోపాలను గర్భధారణ మొదటి రెండవ త్రైమాసికాల్లో చేసే స్క్రీనింగ్ పరీక్షలు లేదా అల్ట్రాసౌండ్ స్కాన్లు లోపాలను ముందుగా గుర్తించడంలో సహాయపడతాయి అని పేర్కొన్నారు. చికిత్స కంటే నివారణే మెరుగైనది అని మనందరికీ తెలిసిందే. పుట్టుకతో వచ్చే లోపాలను నివారించేందుకు 6 ముఖ్య సూచనలు విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ తీసుకోవాలని, బి-కాంప్లెక్స్ విటమిన్లు కొత్త కణాలను తయారు చేయడానికి అవసరం. ముఖ్యంగా ఫోలిక్ యాసిడ్. బలమైన ఆహారంలో సరైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉండటం తల్లీ బిడ్డ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఫోలిక్ యాసిడ్ గర్భధారణకు మూడు నెలల ముందు మరియు ప్రారంభ 12 వారాల్లో రోజుకు 400 మైక్రోగ్రామ్స్ తీసుకోవాలన్నారు. ఇది మెదడు, వెన్ను వంటి ప్రధాన జన్మ లోపాలను నివారించడంలో సహాయపడుతుంది అని మందులు గురించి వైద్యుడితో చర్చించాలని కోరారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల లోగో, గోడపత్రికల విడుదల

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల లోగో గోడ పత్రికలను శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విడుదల చేశారు. ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. నిరుద్యోగ భృతి రూ.5 వేలు ఇవ్వాలని, వెనుక బడిన రాయలసీమ ప్రాంతల అభివృద్ధికి తోడ్పడాలని, కూటమి ప్రభుత్వం ప్రతి జనవరి 1న జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఫిబ్రవరి 6, 7, 8,9 తేదీలలో శ్రీకాకుళంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్‌లు మాట్లాడుతూ నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలు వలసలకు పోయి చాలీచాలని జీతాలతో ఒక్కపూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో పాలకవర్గ విధానాల వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందని. రాష్ట్రంలో మంచినీళ్లు కొరత ఉందేమో గాని మందు కొరత లేదని యువత గంజాయి డ్రగ్స్ వాడకంలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువతకు ఉపాధి దొరక్కపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45 మంది వరకు నిరుద్యో గులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. విద్య వ్యాపారంగా మారిందని, వైద్యం మాఫియా వల్ల అందరికీ అందడం లేదన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణ, కియా పరిశ్రమల్లో 70 శాతం మంది ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రతపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ధను,కుళ్లాయ్ స్వామి దేవ వంశీ ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షులు కుమార్ ఉరవకొండ మండల కార్యదర్శి నవీన్‌బాబు నాగరాజు మొయిన్,తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కులను కాపాడుకోవాలి

▸ దళిత హక్కుల ఉద్యమం జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్లికార్జున

విశాలాంధ్ర-ఉరవకొండ : దళితులంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించి హక్కులను కాపాడు కోవాలని అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ దేశంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఈనెల 5,6,7 తేదీలలో హైదరాబాదులో జరిగిన అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం రెండవ మహా సభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించామని తెలిపారు. ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని నేటికీ దళితులకు పరిమితంగానే విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయని, బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ సరళీకరణ ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేయడం మూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిం చడం ద్వారా దళితుల అభివృద్ధికి అడ్డంకిగా మారిందన్నారు.. ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ లేకపోవడం వలన ఉపాధి ఉద్యోగ అవకాశాలు దళితులకు వాటా దక్కడం లేదని రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ ఆదేశాలు ఉల్లంఘిస్తున్నా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మతో న్మాదం పెరిగిందని దీనివల్ల దేశ వ్యాప్తంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు మహిళలు మైనార్టీలు మేధావులపై దాడులు హత్యలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని చట్టాలను ఉల్లంఘిస్తూ వాటిని మార్చాలని కుట్ర పన్నుతున్నదన్నారు. దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు కుల వివక్షత కుల నిర్మూలన కోసం ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాల నిర్వహణకు భవిష్యత్తు కార్యాచరణ మహాసభలలో రూపొందించినట్లు చెప్పారు.

మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. డెలివరీ సమయంలో కాంప్లికేటెడ్ రిఫరల్ కేసుల వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా ముందస్తు వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్లో శుక్రవారం జిల్లాస్థాయి మాతా శిశు మరణాలపై వైద్యా, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ, మండల స్థాయిలోని చిన్న ఆసుపత్రుల నుండి పెద్ద ఆసుపత్రులకు వెళ్లే సమయంలో వారికి ముందస్తు సమాచారాన్ని అందించి తక్షణమే వైద్యం అందించే విధంగా ఏర్పాట్లు చేసుకుని, తరువాత రోగులను ంబులెన్స్‌లో తరలించాలన్నారు. ఈ ఏడాది జరిగిన 4 మాతృ మరణాల కేసులకు సంబంధించి రాయదుర్గంకు చెందిన దేవిరెడ్డి శ్రీగౌరీ కేసులో నిపుణులైన వైద్య సిబ్బంది కూడిన కమిటీ ద్వారా విచారణ చేపట్టాలన్నారు. అలాగే మాతృ మరణాల కమిటీలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం ఎస్పీఎం డిపార్ట్మెంట్ నుండి ఒక ప్రొఫెసర్ ను మరియు ఒక పీజీని ఉండేలా చూడాలని, జిల్లాలోని పనిచేయుచున్న వైద్య సిబ్బంది అందరూ ఐజిఓటి (ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్) నందు నమోదు చేసుకొని ఆన్లైన్లో ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను పూర్తి చేసి సర్టిఫికెట్ పొందాలన్నారు. ప్రతి హై రిస్క్ పేషెంట్ ఉమెన్ ను వారి యొక్క ఈడిడి (ఎస్టిమేటెడ్ డేట్ ఆఫ్ డెలివరీ) వైద్య సిబ్బంది, ఆశా వర్కర్/ ఏఎన్ఎం, సూపర్వైజర్ వారి డెలివరీకి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి డెలివరీ అయిన తర్వాత వారిని ఇంటికి పంపే వరకు వారి వద్దనే ఉండి వారికి వైద్య సేవలు ఇవ్వాలన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు కల్పించి జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు అరికట్టుటకు వైద్య సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ విభాగ అధికారి డాక్టర్ శంషాద్ బేగం, డిసిహెచ్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ దేవిడ్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుడు డా.నవీన్ కుమార్, బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డిఐఓ డా.యుగంధర్, వైద్య సిబ్బంది డీఎస్ రాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు త్వరగా పరిష్కారం చూపాలి

▸ గ్రామసభలో ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర-యాడికి : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలు సభ దృష్టికి తేవాలని కాలనీవాసులను కోరారు. ఆసుపత్రి కాలనీ, చౌడేశ్వరీదేవి కాలనీ, చెన్నకేశవ స్వామి కాలనీ, లాలెప్ప కాలనీ, అంబేద్కర్ కాలనీలకు సంబంధించి శ్రీరాముల గుడి వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభలో కాలనీ ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య, రాయలచెరువు, తూట్రాళ్లపల్లి మాజీ సర్పంచులు గోపాల్ నాయుడు, శ్యాంసుందర్ నాయుడు, నాగమునిరెడ్డి తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠరెడ్డి, వెలిగండ్ల ఆదినారాయణ, రూపునేని చిట్టిబాబు, రెడ్డిపల్లి ఆది, డి.ఆది చుక్కలూరు రామచంద్రారెడ్డి, తాంద్ర విక్రం, బొట్టుశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గండికోట లక్ష్మణ్, మధురాజు, ఇంటర్ విజయ్, ఆంజనేయులు, కోడూరు చంద్రశేఖర్ రెడ్డి (కేసీఆర్), ప్రవీణ్, తెల్లాకుల వెంకటేష్, పత్తికొండ బాలచంద్రుడు, ఆయా కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, జనవరి 2025

జిల్లాలో పరిశ్రమ స్థాపించడం శుభదాయకం

- వాహనాల తయారీ పరిశ్రమ స్థాపనపై హర్షం
- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ స్థాపించడం శుభదాయకమని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాయలసీమలో ఆజాద్ ఇండియా మొబిలిటీ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ స్థాపించడం పట్ల సిపిఐ పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామంలో70.71 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. జిల్లాలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ పరిశ్రమ ద్వారా జిల్లాలో 2,381 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు. ప్రభుత్వం ఈ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను ఈ జిల్లా వాసులకే కల్పించాలని కోరుతున్నామన్నారు.

ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివస్ ..

కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఇకపై ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో సంబంధిత హెచ్ఓడిలతో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారన్నారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా మార్చడానికి కార్యక్రమం చేపట్టారని ఇందులో మన జిల్లాలో కూడా స్వచ్ఛ జిల్లాగా ఏర్పడడానికి అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ఈనెల 18న ముఖ్యమంత్రి కడప జిల్లా మైదు కూరులో ప్రారంభించనున్నారు. మన జిల్లా స్థాయి అధికారు లందరూ అంకితభావంతో భాగస్వామ్యం కావాలన్నారు. ఈనెల నుండి వచ్చే 12 నెలల పాటు నెలకొక దీంతో ఈ కార్యక్రమం నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా రూపొందిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ, కాలుష్య ప్రభావం తగ్గించడం, పర్యాటకులకు యాత్రికులకు పెట్టుబడిదారులను ఆహ్వానించే విధంగా, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలు మెరుగుపరచడం, తదితర అంశాలతో కూడిన కార్యక్రమాలు ప్రతి మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజా ప్రతినిధులను ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ శివారెడ్డి, కో-ఆపరేటివ్ అధికారి కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ధర్మవరం డివిజన్లోని మెడికల్ ఆఫీసర్లకు, లెప్రసీ నోడల్ ఆఫీసర్లకు కుష్టు వ్యాధి నిర్మూలనపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కుష్టు నివారణ అధికారి తిప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు అర్బన్, రూరల్ లలో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా వ్యాధిగ్రస్తుల నుంచి వారి దుంపల ద్వారా వ్యాపిస్తుంది అని తెలిపారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు గల మచ్చలు ఉంటే అలాగే చేతులలో కాళ్లలో బలహీనత ఉన్న, చెవిపై బుడిపెలు ఉన్న, చర్మం పై బుడి పెలు ఉన్న, అవి కుష్టు వ్యాధిగా అనుమానించవలసి ఉంటుందన్నారు. ఆశా వర్కర్లు తమ కేటాయించిన గృ హాలను సందర్శించి, ఇంట్లో ఉన్న ప్రతి వ్యక్తిని పరీక్షించి సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. నివేదికను సూపర్వైజర్ అయిన ఏఎన్ఎం కి ప్రతిరోజు అందజేయాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ -డాక్టర్ సేల్వియా సాల్మన్, డీపీఎంవోలు రమణ, రెడ్డి కుమార్ రెడ్డి, పిపిఎం కోఆర్డినేటర్లు నాగేంద్ర ,ఆంజనేయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు చర్యలు

విశాలాంధ్ర-కదిరి టౌన్: కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి అవగాహన కల్పించాలని కదిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో సమావేశ భవనంలో డివిజన్ స్థాయిలో సమావేశం జరిగింది. డిప్యూటీ బి మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని అన్నారు. ప్రతి పీ హెచ్‌సి పరిధిలో వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. జిల్లాలో జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలు - తెల్లని రాగి రంగులో గల స్పర్శ లేని మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు పట్టడం ఉంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబి ఆఫీసర్ డాక్టర్ జి.తిప్పయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి వ్యక్తిని కుష్టు వ్యాధి పరీక్షలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఎమ్ఓలు రెడ్డి కుమార్‌రెడ్డి వెంకటరమణలు పిహెచ్సి డాక్టర్లు మరియు నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగికి అశ్రు నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నాగుల బావి వీధి కు చెందిన తలమర్ల వెంకట రమణ రెడ్డి కు అశ్రు నివాళులు పట్టణ ప్రజలతోపాటు వివిధ అధికారులు, పోలీస్ అధికారులు, కేంద్ర బలగాల నడుమ వైభవంగా నిర్వహించారు. మృతుడు తలమర్ల వెంకట రమణారెడ్డి కాశ్మీర్లో విధులలో ఉన్నప్పుడు అనుకోకుండా గుండెపోటుకు గురికావడంతో మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని కాశ్మీర్ నుండి ఢిల్లీకు, ఢిల్లీ నుండి బెంగళూరుకు, బెంగళూరు నుండి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్మీ వాహనంలో ధర్మవరానికి శు క్రవారం తెల్లవారుజామున రెండు గంటలకు కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. అతి చిన్న వయసులోనే ఇంతటి ఘోరం చూడాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు,బంధువులు రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దేశం కోసం సేవ చేయాలన్న తలంపుతోనే ఆర్మీలో చేరడం జరిగిందని, రిటైర్డ్ అయి వస్తాడన్న ఆశతో ఎదురు చూసామని, కానీ భగవంతుడు మాకు లేకుండా చేశాడన్న దుఃఖాన్ని దిగమింగలేకపోతున్నామని తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ కు సంబంధించిన గుర్రం శ్రీనివాసరెడ్డి, చెందమూరు నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, మాసపల్లి సాయికుమార్, పట్టణంలోని వివిధ పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది, అధికారులు, తదితరులు కూడా అక్కడికి చేరుకొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఇంటి నుండి తన సొంత గ్రామమైన డివిజన్ పరిధిలోని చెన్నె కొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామం వద్దకు శవ పేటికను చేర్చారు. అక్కడ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అధికారులు, గ్రామ పట్టణ ప్రజల నడుమ కేంద్ర బలగాలు లాంచనప్రాయంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు. పట్టణం నుండి చెన్నె కొత్తపల్లి వరకు వందలాదిమంది అంత్యక్రియలో భాగంగా ర్యాలీలో పాల్గొని తుది వీడ్కోలను ప్రజలు పలికారు.

విశాలాంధ్ర క్యాలెండర్ల ఆవిష్కరణ...

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని వైయస్సార్ శు క్రవారం వైసీపీ నియోజకవర్గ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో 2025 నూతన విశాలాంధ్ర క్యాలెం డర్లను ఆవిష్కంచారు. విశాలాంధ్ర దినపత్రిక నిక్కచ్చిగా వాస్తవాల వార్తలు రాస్తూ పేదల కోసం, బడుగు బలహీన వర్గాల, ప్రజల పక్షాన నిరంతరం పోరాడు తున్నదన్నారు. విశాలాంధ్రలో అనునిత్యం సమాజా నికి, ఉపయగపడే సమాచారం ప్రచురితమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంతే బిదునూరు రాముతో పాటు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

68 ఏళ్ల తర్వాత దుర్గమ్మ అమ్మవారి జాతరకు అడుగులు

విశాలాంధ్ర-రామగిరి : రామగిరి మండలం నసనకోట-గంగంపల్లి గ్రామాల మధ్య కొలువై ఉన్న దుర్గమ్మకు జాతరను నిర్వహించేందుకు అడుగులు పడనున్నాయి. 68 ఏళ్ల క్రితం నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామస్థులు ఐక్యంగా జరుపుకునేవారు. అయితే నాటి నుంచి పలు కారణాలతో జాతర నిర్వహించలేదు. ఈ ఏడాది జాతర నిర్వహించాలని మూడు గ్రామాల ప్రజలు ఆసక్తి చూపుతుండడంతో ఇదే విషయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె శుక్రవారం పరిటాల శ్రీరాంతో కలిసి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మూడు గ్రామాల పెద్దలతో సమావేశమయ్యారు. జాతర ఈసారి నిర్వహించాల్సిందేనని మూడు గ్రామాల పెద్దలు నిర్ణయించగా ఎలా నిర్వహించాలి, అమ్మవారి ఆలయం వద్ద సాధ్యం అవుతుందా తదితర అంశాల గురించి చర్చించారు. మూడు గ్రామాల ప్రజలు పలు అభిప్రాయాలను ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అందరి అభిప్రాయాలు విన్న తర్వాత జాతర కచ్చితంగా నిర్వహిద్దామని తెలిపారు.

ఆనారోగ్యంతో గ్రామనౌకరు మృతి

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని మధూడి రెవిన్యూ గ్రామ నౌకరు హనుమంతప్ప శుక్రవారం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న తహసీల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ తోపాటు సిబ్బంది గ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలిపారు. తహసీల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ మృతుని కుటుంబా నికి రూ.15 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. అన్ని విధాలుగా అదుకొంటామని భరోసా ఇచ్చారు.

నేడు నవోదయ పరీక్ష

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా వ్యాప్తంగా శనివారం శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు. డీఈవో కృష్ణప్ప ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 19 కేంద్రాలలో 7987 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నాం 1:30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే హాజరుకావాలని కోరారు.

30వ తేదీ వరకు పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవినాహళ్లి గ్రామ పంచాయతీ నక్కలపల్లి, ఉడుగులపల్లి, సంజీవరాయపల్లి గ్రామాలలో 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాల సదస్సులు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుబ్బరాయుడు పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నామని పశు వైద్య సహాయకులు షైక్ అబ్దుల్ రహీం తెలిపారు. పాడి గొర్రెలు, మేకల ఎటువంటి ఆరోగ్య సమస్యలను చూస్తారని, ఆరోగ్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురంలో శుక్రవారం ఎస్సై ఇషాక్ బాష ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్ఐలు రామాంజనేయులు, రమణ లు వాహన చోదకులకు అవగాహన కల్పించారు. వాహన చోదకులు రోడ్డు నిబంధనలను పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం శ్రేయస్కరమన్నారు. అదేవిధంగా వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీరంగప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



విశాలాంధ్ర-ధర్మవరం: వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాసపల్లి సాయికుమార్ వైసిపి నాయకులు సత్కరించారు. మాసపల్లి సాయికుమార్ స్వగృహంలో మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా గజ్జల శివ, వైసిపి కౌన్సిలర్లు చింత ఎల్లయ్య, కాలంగి శ్రీనివాసులు కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మాసపల్లి సాయికుమార్ పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. గజ్జల శివ, చింత ఎల్లయ్య, కాలంగి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా మిత్రుడు మాసపల్లి సాయికుమార్ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియ మించినందుకు సంతోషకరంగా ఉందన్నారు. దినదినాభివృద్ధి చెంది మరెన్నో పదవులకు అధిగమించాలని కోరుకుంటున్నా మన్నారు. మాసపల్లి సాయికుమార్ మాట్లా డుతూ నాపై నమ్మకంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గజ్జల శివ, చింత ఎల్లయ్య, కాలంగి శ్రీనివాసులు, ఓం, దాము, కుమార్, శివ పాల్గొన్నారు.

ప్రమాద బీమా జీవితానికి వెలుగు

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రమాద బీమా ప్రతి కుటుంబానికి వెలుగును ఇస్తుందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన శాఖ ఎస్‌బీఐలో మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు కు ప్రమాద బీమాకు చెందిన రూ.20 లక్షల చెక్కును రీజినల్ మేనేజర్ శశిధర్ అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ రామాంజనేయులు భార్య రత్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీమా సొమ్ముతో మృతురాలి కుటుంబానికి ఈ లబ్ధి చేకూరుందని తెలిపారు. ఈ సదుపాయాన్ని బ్యాంకు ఖాతాదారులంతా వినియోగించుకోవాలని చీఫ్ మేనేజర్ సందీప్ తెలిపారు. స్టేట్ బ్యాంకు సామాజిక సేవా దృక్పథంతో తక్కువ ప్రీమియంతో బీమా అందిస్తుందని చీఫ్ మేనేజర్ వై వి ఆర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బిం గ్రేడ్..

ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2.57 పాయింట్లతో న్యాక్ బి ప్లస్ గ్రేడ్ సాధించిందని కే హెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ... అవసరమైన మేర వసతులు ఏర్పాటు చేసుకొంటూ దినదిన ప్రవర్ధమానమై న్యాక్ బృంద మూల్యాంకనంలో కళాశాల బిం గ్రేడ్ పొందడం హర్షణీయం అన్నారు. ఈ నెల 8, 9 తేదీలలో నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎఏసి) బృందం కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి, విద్యా ప్రమాణాలు పరిశీలించడం జరిగిందన్నారు. గ్రేడ్ సాధించడంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన అర్హతలు గల అధ్యాపక, అధ్యాపకేతర బృందం వుండడం జరిగిందన్నారు. ఈ అయిదేళ్లలో విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతా ఫలితాలు రావడం. ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, క్రీడలలో సాధించిన విజయాలు, అధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, జిమ్, ఆర్.వో. వాటర్ ప్లాంట్, సీ.సీ. కెమెరాలు, కాంపౌండ్ వాల్, పచ్చని పరిసరాలతో కూడిన మంచి వాతావరణం కళాశాలలో వుండడం, న్యాక్ బృందం కీలకంగా పరిగణించడం జరిగిందన్నారు. కళాశాల అభివృద్ధి కోసం మౌలిక వసతుల ఏర్పాటులో ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, పార్లమెంటు సభ్యులు పార్థసారథి , సీపీడిసి మెంబర్లు, మున్సిపల్ అధికారులు, పట్టణంలోని ప్రముఖ దాతలు,పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారం వల్ల గతంలో ఉన్న "సి గ్రేడ్" నుండి బిం గ్రేడ్‌కు కళాశాలను తీసుకురావడం ఆనందదాయకం అన్నారు.

ఈ కృషిలో పాత్రికేయ బృందం సహకారం మర్చిపోలేనిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. కళాశాలలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి ఈ గ్రేడ్ మరింత దోహద పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు.

మంత్రి సవితమ్మపై ఉషశ్రీ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

విశాలాంధ్ర-పెనుకొండ: వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ మంత్రి సవితమ్మపై చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని టిడిపి నాయకులు కన్వీనర్లు శ్రీరాములు సిద్దలింగప్ప, మునిమడుగు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాల్గొని వీరు మాట్లాడుతూ గురువారం పుట్టపర్తిలో ఉషశ్రీ చరణ్ రెడ్డి ఇసుక గురించి మాట్లాడిన తీరు అర్ధరహితం అన్నారు. గత ప్రభుత్వం లో అక్రమ ఇసుక రవాణా ద్వారా బెంగళూరుకు తరలించి కోట్లకు పడగలెత్తింది మీ వైసిపి నాయకులు కాదా అని ప్రశ్నించారు. ల్యాండ్ సెటిల్మెంట్లు కూడా వైసిపి ప్రభుత్వంలోనే జరిగాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరు కాలంలో అభివృద్ధి పైనే మంత్రి సవితమ్మ దృష్టి సారించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సవితమ్మ కి చెందిన కంకర క్వారీని సీజ్ చేయించింది వైసిపి పార్టీ నాయకులేనని, కంకర వ్యాపారంలో పోలీసుల పాత్ర ప్రస్తుతం లేదని చెప్పారు. మునిమడుగులో ఒక మహిళపై జుట్టు కత్తిరించి దాడి చేయడానికి టిడిపి పార్టీ ఖండిస్తున్నదని చెప్పారు. ఈ దాడికి కారణం వైసిపి నాయకులే అని, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు, అదేవిధంగా జిల్లా వైసీపీ అధ్యక్షురాలు అసత్య ప్రచారాలతో దౌర్జన్యపు మాటలతో మాట్లాడితే నియోజకవర్గం ప్రజలు సరైన బుద్ధి చెప్తారని టిడిపి నాయకులు టిడిపి నాయకులు కన్వీనర్లు శ్రీరాములు సిద్దలింగప్ప, మునిమడుగు వెంకటరాముడు అశ్వర్థనారాయణ, రమణమ్మ, రఘువీర్ హెచ్చరించారు.

బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలోనే అవినీతి అక్రమ వసూళ్లు...

సస్పెండ్ చేసేవరకు దశలవారీగా ఆందోళనలు

పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని పీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపిరెడ్డి పల్లి పృథ్వీ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీ హెూమ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్‌ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. అవినీతి బాగోతం గురించి ఇప్పటికే పత్రికల్లో వచ్చిందని, పక్క ఆధారాలు, ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ చూపుతున్న కలెక్టర్, మంత్రి సవితమ్మ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మంత్రి సవితమ్మ సొంత జిల్లాలోనే బీసీ సంక్షేమ అధికారిని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. విచారణ పేరిట కాల యాపన చేయకుండా అవినీతికి పాల్పడుతున్న డిడి నిర్మల జ్యోతిపై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నందకిషోర్,మధు,మారుతి, చైతన్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఆంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ సమాచారాన్ని స్థానికులు పట్టణ ప్రముఖులు, ప్రముఖ దాత డోల రాజారెడ్డికు సమాచారాన్ని అందించారు. డోలారేజారెడ వార్డు కార్యకర్తలతో కలిసి ఆ కుటుంబంకు సంతాపం తెలుపుతూ రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా పరిష్కరించేందుకు తానున్నానని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసిపీ నాయుకులు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కాకి గ్రామ పంచాయతీ లక్కప్పన పల్లి గ్రామానికి చెందిన రంగప్ప, రామన్న, సిద్దరాజు జగన్నాథ్, సోమశేఖర్ ఐదు కుటుంబాలు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై టీడీపీలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దాసిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సిద్ధగంగప్ప, కుంచిటిగా ఒక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాడగేరి మూర్తి, పంచాయతీ యూనిట్ ఇంచార్జ్లు హేమంత్ కుమార్,వైస్ సర్పంచ్ ఎల్మేపల్లి రాజు, తిమ్మేగౌడు దొడ్డేరి ఉమేష్,పిల్లిగుండ్లు నరసప్ప, యోగానంద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారునికి షీల్డ్ అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణానికి చెందిన గణేష్ క్రికెట్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు తరపున పాల్గొని విజేతగా నిలబడడంతో క్రికెట్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు వద్దే బాలాజీ గణేశుని ప్రత్యేకంగా అభినందిస్తూ ధర్మవరం ఆర్డిటి క్రీడా మైదానంలో షీల్డ్ ను వారు బహూకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు కడపలో జరిగిన అండర్-12 జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్య వహించి జట్టు గెలుపుకు కీలకపాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం...

విశాలాంధ్ర-చిలమత్తూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సజావుగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ వ్యాప్తంగా త్రాగునీటి సమస్య తలెత్తకుండా, రాబోయే వేసవి దృష్టిలో పెట్టుకొని ఆయా పంచాయతీల కార్యదర్శులు సర్పంచులు నీరు వ్యర్థముగా వెళ్లకుండా కావాల్సినన్ని మాత్రమే వాడుకుంటూ ముందుకెళ్లాలన్నారు, మొరంపల్లి, సంజీవరాయన పల్లి, చెరువు కింద పల్లి, తదితర గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రహదారులపై మురుగు నీరు ప్రవహిస్తున్నదన్నారు విషయాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు, ఈ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, తహసిల్దార్ యూనస్, ఎస్సై మునీర్ అహ్మద్, వైస్ ఎంపీపీ భయప, ఎంపీటీసీలు, సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, జనవరి 2025

అభివృద్ధికి ఆమడదూరంలో నార్పల

విశాలాంధ్ర- నార్పల : అభివృద్ధికి ఆమడ దూరంలో నార్పల కేరాఫ్ గా నిలిచింది. అనేక మండలాలు వేగవంతంగా పురోగతి సాధిస్తున్నా రాజకీయ నాయకుల, అధికారులు నిర్లక్ష్యంతో నార్పల పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి.కూరగాయల మార్కెట్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల కల్పన వంటివి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. టీడీపీ ప్రభుత్వం వచ్చి 8 నెలలు వచ్చిన అభివృద్ధిలో పురోగతి లేదు.కూరగాయలు,మాంసం, చేపల విక్రయాలు, సంత రోడ్లపైనే కొనసాగుతున్నాయి. నేతల మధ్య సమన్వయ లోపమే కారణం. బస్టాండ్ దగ్గర డ్రైనేజ్ కాలువను మధ్యలో ఆపడం వల్ల అక్కడ మురుగు నీరు రోడ్డుపై పారుతుంది. నాలుగు సంవత్సరాల పూర్తయిన కూడా కస్తూర్బా కళాశాల ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు. మరో ఐదు నెలలు మొహరం పండగ రావడంతో ఇంతవరకు ఏ పని ముందుకు సాగలేదు. ఇక్కడ ఏ ఎమ్మెల్యే వచ్చిన గూగూడు గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా చెప్పడం తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం. గూగూడు కుళ్లాయి స్వామి గుడికి రంగులు వేయడం తప్ప అభివృద్ధి చేయడంలో నాయకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రతి ఏడాది కుళ్లాయి స్వామికి ఉత్సవాలకు వచ్చే నాయకులు హడావిడి చేయడం తప్ప, అభివృద్ధి చేయడంలో గాలికి వదిలేస్తున్నారు.క్రితం ఏడాది సరైన వసతులు లేక భక్తులు ఉండడానికి సరైన సదుపాయాలు ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉండడంవల్ల గూగూడు రోడ్డు మార్గమధ్యలోనే 3 గంటలు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మరో ఐదు నెలలు జరిగే గూగూడు ఉత్సవాల్లో అభివృద్ధి ముందు సాగేనా.? స్పీడ్ బ్రేకర్లు వేయించమని అధికారులకు ఎన్నిసార్లు సీపీఐ నాయకులు విన్నవించిన అధికారులో చలనం లేకుండా పోయింది. నార్పల మండలం ఊరు గొప్ప పేరు దిబ్బ గా తయారైంది. ఇంత పెద్ద నార్పల మండలంలో గాంధీ విగ్రహము, బస్టాండ్ లేకపోవడం ప్రజలు తీవ్ర అసంతృప్తి వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం మారినా మారని పరిస్థితి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతైనా తమ గ్రామం అభివృద్ధి చెందుతుందేమోనన్న ఆశతో ఉన్న గ్రామస్తులకు అభివృద్ధి మాత్రం గాలికి వదిలేశారు. నార్పల మండలాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విచ్చలవిడిగా మద్యం దుకాణాలు

విశాలాంధ్ర-హిందూపురం: వైసీపీ కార్యాలయంలో హిందూ పురం ఇన్చార్జి దీపికా వేణు ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, హిందూపురం టీడీపీ నాయకులు సిండికేట్ అయి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నారని, అన్ ఆథరైజ్డ్ లిక్కర్ షాప్స్ నిర్వహిస్తున్న పట్టించుకోవడం లేదని, నియోజకవర్గ వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నప్పటికీ, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం హిందూపురంకు వస్తున్ననూ అధికారులు ఏ మాత్రం పట్టించుకోరని, ఎమ్మెల్యే బాలకృష్ణ మద్యం నిర్ణయించిన ధర కన్నా అధికంగా అమ్ముతున్ననూ అధికారులు ఏమాత్రం పట్టించుకోరని, క్వాలిటీ లిక్కర్, లెస్ కాస్ట్ పూర్తి నాణ్యమైన మద్యం అందిస్తామని సీఎం హామీ ఇచ్చిననూ, ఆ హామీలన్నీ గాలికి వదిలేసారని, సీఎం చంద్రబాబు బెల్ట్ షాపులు నడిపితే ఐదు లక్షలు జరిమానా విధిస్తామని చెప్పినప్పటికీ, ఆ మాటను తుంగలో తొక్కి ఎమ్మెల్యే బాలకృష్ణ తన అనుచరులతో బెల్ట్ షాప్స్ నడిపిస్తున్నారని, ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు మద్యం దుకాణాల నుంచి అధిక మొత్తంలో వాటాలు వసూలు చేసి, బాలకృష్ణకి కూడా పంపుతున్నట్లు ఆరోపించారు. సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం అందించలేని పక్షంలో రోడ్లమీద వచ్చి నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఆంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ సమాచారాన్ని స్థానికులు పట్టణ ప్రముఖులు, ప్రముఖ దాత అయిన డోల రాజారెడ్డి కు సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న డోలారేజారెడ్డి తన వార్డు కార్యకర్తలతో కలిసి ఆ కుటుంబంకు సంతాపం తెలుపుతూ తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా పరిష్కరించేందుకు తానున్నానని వారు భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి సేవా భావాన్ని అలవర్చుకోవాలి

శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి వ్యక్తి సేవ భావాన్ని అలవర్చుకున్నప్పుడే కుటుంబంలోనూ సమాజంలోనూ మంచి గుర్తింపు లభిస్తుందని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 380 మంది రోగులకు సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్యులు, నర్సులు చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశారు. కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా ఆవుల అభిరామ్, తండ్రి శ్రీనివాసులు నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరము ఈ సేవా కార్యక్రమాలను నెలలో ఒక వారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహిస్తున్న ఇటువంటి సేవలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని, రోగులకు ఇది వరం లాగా మారడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు, దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆసక్తిగా గల దాతలు సెల్ నెంబర్ 9966047044కు గాని 903044065కు గాని సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన హ్యూమన్ రైట్స్ చైర్మన్

విశాలాంధ్ర-తనకల్లు: సత్య సాయి జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన విజయభాస్కర్ రెడ్డిని ఏపీ తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్మన్ తన కంటి వేణుగోపాల్ రెడ్డి ఆయన నివాసంలో దృశ్యాలువాతో పూలమాలలు వేసి సత్కరించారు ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ చైర్మన్ మాట్లాడుతూ పార్టీ స్థాపన నుండి విజయ భాస్కర్ రెడ్డి మండల నియోజకవర్గాలలో తనదైన శైలిలో పార్టీ ప్రతిష్ట కోసం పని చేశారని అందుకే ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం జిల్లా ఉపాధ్యక్షులు పదవి ఇచ్చి గౌరవించిందన్నారు మండల కన్వీనర్ స్థాయి నుండి నేడు జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇచ్చి నా బాధ్యతను మరింత పెంచారని పార్టీ కోసం కార్యకర్తలకు అండగా ఉంటానని అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు రెడ్డి మల్లప్ప ఎల్ఐసి భాస్కర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని పి. బ్యాడిగేరా హెచ్ది హల్లి అగళి ఆర్ జి హల్లి, గ్రామాలలోని రైతులకు శుక్రవారం వ్యవసాధికారుల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల పైన, రైతులకు లబ్ధి కూర్చే విషయం పైనా సమాచార హక్కు చట్టం కాల పరిమితిలో, సదరు అర్జీకి సంబంధించిన సమాచారము తదితర అంశాల పైన రైతులకు క్షుణ్ణంగా అదేవిధంగా అప్పిలేట్ అధికారి 1 అప్పిలేట్ అధికారి 2 అంశాలపై కూడా చర్చించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేడు గొర్రెల సహకార సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - బెలుగుప్ప : బెలుగుప్ప దుద్దేకుంట ప్రాథమిక గొర్రెల సహకార సంఘం కు శనివారం ఎన్నికల నిర్వహిస్తున్నారు. ఎన్నికల అధికారిగా కళ్యాణదుర్గం మండల పశువైద్యాధికారి డాక్టర్ మంజునాథ్‌ను నియమించారు. ఈ సంఘంలో మొత్తం 36 మంది సభ్యులు ఉన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఆంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ సమాచారాన్ని స్థానికులు పట్టణ ప్రముఖులు, ప్రముఖ దాత డోల రాజారెడ్డికు సమాచారాన్ని అందించారు. డోలారేజారెడ వార్డు కార్యకర్తలతో కలిసి ఆ కుటుంబంకు సంతాపం తెలుపుతూ రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా పరిష్కరించేందుకు తానున్నానని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వ భౌముడు, తెలుగువారి ఆత్మ గౌరవం, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు బుక్కరాయసముద్రం మండలం, నీలారెడ్డిపల్లి గ్రామంలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించి, అక్కడి నుండి శింగనమలలోని ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొంటామని చెప్పారు. రక్తదాన శిబిరంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,అనుబంధ విభాగాల నాయ కులు పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

విశాలాంధ్ర - అగళి : టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జడ్పీటీసీ ఉమేష్ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను శనివారం ఉదయం 10 గంట లకు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తామని, కావున అగళి మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర-అమరాపురం: టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకను నేడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నామని టిడిపి మండల కన్వీనర్ గణేష్ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు జయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తామని తెలిపారు. అదేవిధంగా గొల్ల మారసపల్లిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు .కావున అమరాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో నేడు శనివారం నిర్వహించే ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయాలని తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నిర్వహిస్తున్నామని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక మండల కేంద్రంలో జరిగే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 29వ వర్ధంతి వేడుకలను మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న,తెలిపారు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను శనివారం ఉదయం 10 గంటలకు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నామని,వారు తెలియజేశారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తామన్నారు.కావున రొళ్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,ఎన్టీఆర్ అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర-గార్లదిన్నె: పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వ భౌముడు, తెలుగువారి ఆత్మ గౌరవం ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 7:15 గంటలకు గార్లదిన్నె మండల హెడ్ కోర్టర్ లోబస్టాండ్ ఆవరణంలో ఎన్టీఆర్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులర్పించడం జరుగుతుంది. సింగణమల నియోజకవర్గం శాసన సబ్యూరాలు బండారు శ్రావణి శ్రీ గారి అలాగే సింగణమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సబ్యూలు ముంటిమడుగు కేశవరెడ్డి అన్నగారి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ద్విసభ్య కమిటీ సబ్యూలు ముంటిమడుగు కేశవరెడ్డి అన్నగారు హాజరవుతారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా గార్లదిన్నె మండలం కన్వీనర్ రంగనాయకులు తెలిపారు.

నారాయణ సేవలో గర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు వైద్య పరీక్షల కొరకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు ఇతర అనారోగ్యముతో చికిత్సల కొరకు వచ్చిన వారికి ఆరోగ్య కార్యకర్తలకు శుక్రవారం నారాయణ సేవలో భాగంగా మధ్యాహ్నం, అన్నదానం,వాటర్ పాకెట్లను అందజేసినారు . ఈ కార్యక్రమానికి ఆకుల రాజారామ్ భార్య భవాని వీరి యొక్క కుమారులు ఆకుల హరిణి, ఆకుల అలకనంద, గారి యొక్క పేరు మీద సహకరించినారు, సేవా కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించినారు, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన వారికి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందరికీ భగవాన్ బాబావారి యొక్క అనుగ్రహ ఆశీస్సులు నిండుగా కలిగి ఉండాలని కోరుతున్నామని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

మంత్రి సవితమ్మపై ఉషశ్రీ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

విశాలాంధ్ర-పెనుకొండ: వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ మంత్రి సవితమ్మపై చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని టిడిపి నాయకులు కన్వీనర్లు శ్రీరాములు సిద్ధలింగప్ప, మునిమడుగు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాల్గొని వీరు మాట్లాడుతూ గురువారం పుట్టపర్తిలో ఉషశ్రీ చరణ్ రెడ్డి ఇసుక గురించి మాట్లాడిన తీరు అర్ధరహితం అన్నారు. గత ప్రభుత్వం లో అక్రమ ఇసుక రవాణా ద్వారా బెంగళూరుకు తరలించి కోట్లకు పడగలెత్తింది మీ వైసిపి నాయకులు కాదా అని ప్రశ్నించారు. ల్యాండ్ సెటిల్మెంట్లు కూడా వైసిపి ప్రభుత్వంలోనే జరిగాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరు కాలంలో అభివృద్ధి పైనే మంత్రి సవితమ్మ దృష్టి సారించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సవితమ్మ కి చెందిన కంకర క్వారీని సీజ్ చేయించింది వైసిపి పార్టీ నాయకులేనని, కంకర వ్యాపారంలో పోలీసుల పాత్ర ప్రస్తుతం లేదని చెప్పారు. మునిమడుగులో ఒక మహిళపై జుట్టు కత్తిరించి దాడి చేయడానికి టిడిపి పార్టీ ఖండిస్తున్నదని చెప్పారు. ఈ దాడికి కారణం వైసిపి నాయకులే అని, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు, అదేవిధంగా జిల్లా వైసీపీ అధ్యక్షురాలు అసత్య ప్రచారాలతో దౌర్జన్యపు మాటలతో మాట్లాడితే నియోజకవర్గం ప్రజలు సరైన బుద్ధి చెప్తారని టిడిపి నాయకులు టిడిపి నాయకులు కన్వీనర్లు శ్రీరాములు సిద్ధలింగప్ప, మునిమడుగు వెంకటరాముడు అశ్వర్థనారాయణ, రమణమ్మ, రఘువీర్ హెచ్చరించారు.

రక్తదాన శిబిరం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నేడు శనివారం రాయదుర్గం పట్టణంలో జరిగే రక్తదాన శిబిరం జయప్రదం చేయాలని బొమ్మనహాల్ టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి కోరారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగే రక్త రక్తదాన శిబిరం కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్త దానం చేసి జయప్రదం చేయాలని కోరారు. మండల తరపున తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆశ్రమంలో నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో శుక్రవారం జానపాటి శ్రీనివాసులు (ప్రెస్),భార్య శ్రీదేవి, కుమార్తెలు వర్షశ్రీ, త్రిశశ్రీ, కుమారుడు వెంకట సాయి మోక్షిత్ వీరి కుటుంబం మకర సంక్రాంతి శుభ సందర్భంగా వృద్ధులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా కుటుంబంతో కలిసి ఆశ్రమంలో వారి అందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య పవన్, సన్నిహితులు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

మందలపల్లిలో మాలల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మందలపల్లి శ్రీ రంగా బ్రిలియంట్ కాన్వెంట్ ఆవరణంలో మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ క్రమంలో మాల సంఘం తాలూకా అధ్యక్షుడు పాండురంగప్ప మాట్లాడుతూ 19వ తేదీ ఉదయం 11 గంటలకు మాల మహానాడు తరపున వణికే ఓబవ్వ జయంతిని మందలపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మాలలు అందరూ ఐక్యమత్యంతో హాజరవ్వాలని అలాగే ముఖ్యఅతిథులుగా మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ ,డైరెక్టర్ కమలమ్మ ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి మాజీ మంత్రి నరసే గౌడ్ , తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమకుమార్, మూర్తి,కాచి కుంట వెంకటేష్, బసవరాజు,సర్పంచ్ లక్ష్మీనారాయణ,లక్ష్మణ్,జయరామప్ప తదితర మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు..

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని గూగూడు గ్రామంలో ప్రసిద్ధి చెందిన కుళ్లాయి స్వామి వారి దేవస్థానంలో హుండీల లెక్కింపు ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఆలయ హుండీలు లెక్కించగా రూ .16,53,160 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శోభ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ నాగలి రాజు 68వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో గర్భవతులకు పాలు బ్రెడ్ పంపిణీ చేశారు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, శ్రీరాములు, విలేఖరి మరి స్వామి, శివ ప్రసాద, తిప్పేస్వామి, వన్నూరు స్వామి, బెలగల్లు బసవరాజ్, బిం చే బసప్ప, తాయప్ప, ఓబులాపురం, మహేష్, శివప్ప, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.